తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

నిజం.. నిర్భయంగా

హైదరాబాద్ | పేజీలు 8 /aksharagalam.com ఆదివారం, మార్చి 6, 2026 సంపుటి : 14 సంచిక :11వెల : 3/-

## ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ కుమారుడు ముజ్తబా హొస్సేనీ ఖమేనీకి గాయాలు!



హైదరాబాద్ : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలే లక్ష్యంగా 80 యుద్ధ విమానాలు, 230 బాంబులతో ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దీనికి దీటుగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతిదాడులు జరిపింది. దీంతో పశ్చిమాసియా అగ్ని గుండాన్ని తలపిస్తున్నది. కాగా, ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించగా, ఆయన కుమారుడు ముజ్తబా హొస్సేనీ ఖమేనీకి గాయాలైనట్లు ఇజ్రాయెల్ మీడియా వర్గాలు, భద్రతా అధికారులు వెల్లడించారు.

## ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి

- గల్ఫ్ దేశాలకు సారీ చెప్పిన ఇరాన్ ప్రెసిడెంట్
- ఎనిమిదో రోజుకు చేరుకున్న యుద్ధం
- ఇప్పటి వరకు చేసిన దాడికి 'సారీ' అన్న పెజెష్కియాన్
- గల్ఫ్ దేశాలపై ఇక దాడులు చేయబోమన్న అధ్యక్షుడు
- పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం ప్రతిదాడి చేస్తామని హెచ్చరిక



2లో



మిగతా 2లో

## ట్రిపుల్ టైటిల్ వేటలో..

- నేడు టి20 వరల్డ్ కప్ ఫైనల్
- న్యూజిలాండ్‌తో భారత్ ఢీ
- జోరు మీదున్న టీమిండియా ఆత్మవిశ్వాసంతో కివీస్
- రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రసారం

భారత జట్టు 2024 టి20 ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన తర్వాత ఇప్పటి వరకు 49 మ్యాచ్‌లు ఆడితే 40 గెలిచింది. 2023 ఆగస్టు నుంచి మన టీమ్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. జట్టులో పలు మార్పులు చేసుకున్నా, ఆఖరి క్షణాల్లో ఆటగాళ్లను చేర్చినా ఫలితాల్లో మాత్రం తేడా రాలేదు. ఎలాంటి నిర్ణయం, వ్యూహమైనా అద్భుతంగా పని చేశాయి. ఇలాంటి విజయాల తర్వాత, ఇంత బలమైన జట్టుకు ఇప్పుడు వరల్డ్ కప్ గెలిచేందుకు అన్ని రకాలుగా అర్హత ఉంది. కానీ అనిశ్చితికి మారుపేరైన టి20 క్రికెట్‌లో కొన్ని అనూహ్య క్షణాలు కూడా రాత మారుస్తాయి. అలాంటివి అధిగమించి టీమిండియా మూడోసారి, వరుసగా రెండోసారి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకొని కొత్త చరిత్ర సృష్టించగలదా?



## కర్ణుడు కాదు కుంభకర్ణుడు, మహాక్రూరుడు

- పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి కర్ణుడే అయితే రైతుబంధు ఎందుకు వేయడం లేదని ప్రశ్న
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నారన్న హరీశ్ రావు

తాను కర్ణుడిలాంటి వాడినన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కర్ణుడు కాదని, కుంభకర్ణుడని ఎద్దేవా చేశారు. తనను తాను కర్ణుడితో పోల్చుకుంటున్న ముఖ్యమంత్రి మహాక్రూరుడు అని మండిపడ్డారు. కర్ణుడు మాటతప్పని వాడని,

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రపతిని అవమానించడం సిగ్గుచేటు

- బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులూ అతిక్రమించింది
- ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

న్యూఢిల్లీ :రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అవమానించడం నిజంగా సిగ్గుచేటు అని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. గతంలో




2లో

## గణపతి కూడా లొంగిపోవాలి..

# ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం

**ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలి -సీఎం రేవంత్ రెడ్డి**





- 130 మంది మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు చాలా కృషిచేశారు
- లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తున్నాం
- శాంతియుత మార్గాలతోనే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. దశాబ్దాలుగా అడవిని నమ్ముకుని పోరాటం చేస్తున్న కీలక నేతలు సైతం ప్రజాస్వామ్య మార్గాన్ని ఎంచుకోవడం రాష్ట్రంలో శాంతి స్థాపనకు కొత్త ఊపిరి పోసింది. ప్లాటూన్-1, వంటి ప్రధాన విభాగాలకు చెందిన ఈ మావోయిస్టుల లొంగుబాటు వెనుక పోలీసు ఉన్నతాధికారుల దీర్ఘకాలిక శ్రమ, ప్రభుత్వ పునరావాస విధానాలపై ఉన్న నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ భారీ లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు మొత్తం 124 అత్యాధునిక తుపాకులను వారు పోలీసులకు అప్పగించారు. వీటిలో ఒక రైఫిల్‌తో పాటు, రైఫిళ్లు, రైఫిళ్లు, , 18 .303

- మిగతా 2వ పేజీలో



2లో

## యుద్ధ కల్లోలం...

- విమానాశ్రయాలపై దాడులు
- మంటల్లో టెహ్రాన్ విమానాశ్రయం
- 16 విమానాలు ధ్వంసం: ఇజ్రాయెల్
- దుబాయ్ ఎయిర్‌పోర్టుపై ఇరాన్ దాడులు
- ఇరాక్‌లో సైనిక విమానాశ్రయంపై కూడా
- మీపై దాడులు చేసినందుకు క్షమించండి
- గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుని విజ్ఞప్తి
- ఇది ఇరాన్ ఓటమి ప్రకటనే: ట్రంప్
- హార్ముజ్ వద్ద మీకోసం వెయిటింగ్
- అమెరికా సేనలను కవ్వించిన ఐఆర్‌జీసీ
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం
- నబిషిట్ వద్ద 47 మంది దుర్మరణం

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది: లోకేశ్

- ప్రజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్
- ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్
- రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్





## చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చందానగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం
- 40 మంది మహిళలకు పురస్కారాలు

చందానగర్: చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, ఆర్థిక స్వావలంబన సాధనే లక్ష్యంగా ఆడబిడ్డలు కష్టపడాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం చందానగర్‌లో అంతర్జాతీయ

## కొత్తగా ఆలోచించే వారి కోసం

# క్రియేటివ్ సిటీ

- త్వరలో అమరావతి వేదికగా గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు
- సాంకేతికతతో భారత్‌కు రివర్స్ మైగ్రేషన్ తప్పదని సీఎం వెల్లడి
- దక్షిణాదిలో తగ్గుతున్న జననాల రేటును పెంచేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- భారతీయులు.. ప్రపంచంలో గ్లోబల్ లీడర్లు
- రివర్స్ మైగ్రేషన్.. నిపుణులు తిరిగి ఇండియాకు

'విభిన్నంగా ఆలోచించే వారి కోసం, సృజనాత్మకతకు పెద్దపీట వేసే మేధావుల కోసం అమరావతిలో అత్యాధునికమైన 'క్రియేటివ్ సిటీ'ని నిర్మిస్తున్నాం. కేవలం పరిపాలనా నగరంగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సులో పాల్గొన్న ఆయన, తన ప్రసంగంలో అమరావతి అభివృద్ధికి సంబంధించి కీలక విషయాలను ప్రపంచ దేశాల ప్రతినిధులతో పంచుకున్నారు. అమరావతిలో కేవలం భవనాలు మాత్రమే



## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది: లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు. మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండిపోతారా? అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

## చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

మహిళాదినోత్సవాన్ని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పలువురు మాజీ కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో పురుషాధిక్యత అడుగడుగునా ఉందన్నారు. రాజకీయాలు కూడా దానికి అతీతం కాదన్నారు. పోటీ ప్రపంచంలో మహిళలు నిలదొక్కుకోవాలంటే రెట్టింపు ప్రయత్నం చేయక తప్పదన్నారు. అమ్మాయిలు తమ కాళ్ల మీద తాము నిలబడి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనకు కూడా కూతురు ఉందని గుర్తు చేస్తూ, యువతకు ఆయన కీలక సూచనలు చేశారు. ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడకుండా, సొంతంగా ఉద్యోగం లేదా వ్యాపారం చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచే స్థాయికి ఎదిగినప్పుడే సమాజంలో గౌరవం, గుర్తింపుతో పాటు మహిళలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళా రిజర్వేషన్లు అమలులోకి రానున్న నేపథ్యంలో విద్యావంతులు, సామాజిక స్థితిగతులపై అవగాహన ఉన్న మహిళలు రాజకీయాల్లోకి రావాలని సూచించారు.

## ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు. "ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరఫున, ఇరాన్ ప్రజల తరఫున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు. ఇరాన్‌పై ఆ దేశాలు దాడి చేయకపోతే తాము కూడా ఎలాంటి క్షిపణులు ప్రయోగించకూడదని తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయించింది" అని ఇరాన్ స్టేట్ టీవీలో ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ట్రిపుల్ టైటిల్ వేటలో..

అహ్మదాబాద్: టి20 ప్రపంచ కప్‌లో రెండుసార్లు (2007, 2024) విజేతగా నిలిచి ఇప్పుడు మూడో టైటిల్‌పై గురి పెట్టిన జట్టు ఒకవైపు...తొమ్మిది ప్రయత్నాల్లో ఒక్కసారి కూడా ట్రోఫీని అందుకోలేకపోయిన జట్టు మరోవైపు... ఒక టీమ్ టోర్నీ గెలిస్తే తొలిసారి 'ట్రిపుల్' సాధించిన జట్టు కావడంతో పాటు సొంతగడ్డపై నెగ్గిన తొలి టీమ్‌గా కొత్త చరిత్ర సృష్టిస్తుంది. మరో టీమ్ గెలిస్తే సుదీర్ఘ కాలంగా అందకుండా ఊరిస్తున్న వరల్డ్ కప్ కల నెరవేరుతుంది. ఇలాంటి అంచనాల మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో నేడు డిఫెండింగ్ చాంపియన్ భారత్, న్యూజిలాండ్ మధ్య టి20 వరల్డ్ కప్ ఫైనల్ జరగనుంది. స్వదేశంలో టీమిండియా విజయంపై అభిమానులు భారీ ఆశలతో ఉండగా... కివీస్ తమ స్థాయికి మించిన ప్రదర్శనను కనబర్చాలని పట్టుదలగా ఉంది. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన ఇదే మైదానంలో టి20 వరల్డ్ కప్ ఫైనల్ గెలిచి ట్రోఫీని అందుకోవాలని సూర్యకుమార్ బృందం భావిస్తోంది. ప్రపంచకప్‌లో భారత్ ప్రదర్శన చూస్తే ఇప్పుడు ఫైనల్ కోసం తుది జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం కనిపించడం లేదు. కానీ 'సూపర్ ఎయిట్స్' దశలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పేలవ ఆట జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. గతంలో ఎంత ఘనంగా బౌలింగ్ చేసినా టి20ల్లో తాజా ఫామ్ కీలకం. దాదాపు 12 పరుగుల ఎకానమీతో అతను 4 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగాడు. వరుణ్ మిస్టరీని ప్రత్యర్థులు ఛేదించినట్లుగా కనిపిస్తోంది. టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఇదే భావిస్తే అతని స్థానంలో ఎడంచేతి వాటం స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం దక్కవచ్చు. ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌పై కూడా కాస్త సందేహం ఉన్నా... ఒంటిచేత్తో ఆట స్వరూపాన్ని మార్చే అతడిని పక్కన పెట్టే ఆలోచన చేయకపోవచ్చు. సంజు సామ్సన్ గత రెండు మ్యాచ్‌లలో చెలరేగిన విధంగా మరో నాకౌట్ మ్యాచ్‌లోనూ ఆడితే జట్టుకు తిరుగుండదు. సూర్యకుమార్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ కూడా సత్తా చాటితే భారీ స్కోరు ఖాయం. చివర్లో హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ వేగంగా అందించే అదనపు పరుగులతో ప్రత్యర్థికి టీమిండియా సవాల్ విసరడం ఖాయం.ముందుగా బ్యాటింగ్ చేస్తే మరోసారి 200కు పైగా స్కోరు చేస్తే జట్టు నిశ్చింతగా ఉండవచ్చు.

# యుద్ధ కల్లోలం.. విమానాశ్రయాలపై దాడులు

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధ కల్లోలం నానాటికీ పెరుగుతూనే ఉంది. శనివారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కనీవినీ ఎరగని స్థాయిలో దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై భారీగా క్షిపణులు, బాంబులతో విరుచుకుపడ్డాయి. దాంతో విమానాశ్రయం, పరిసర ప్రాంతాలు దద్దరిల్లిపోయాయి. ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ విభాగానికి చెందిన 16 విమానాలను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. హెజ్బొల్లా తదితర గ్రూపుల నుంచి ఆయుధాలు, నిధుల సేకరణకు ఆ విమానాలను ఇరాన్ వినియోగిస్తోందని ఆరోపించింది. విమానాశ్రయ సమీపంలోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఎయిర్ డిఫెన్స్ కమాండ్ సెంటర్ కూడా దాడుల్లో ధ్వంసమైంది. ఇస్ఫహాన్‌లోని అణు కేంద్రంపైనా బాంబుల వర్షం కురిసింది. ఒక్క రోజులోనే ఇరాన్‌వ్యాప్తంగా 400కు పైగా లక్ష్యాలపై దాడులు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. వారం రోజుల్లో ఇరాన్‌లో 3,000కు పైగా లక్ష్యాలను ధ్వంసం చేశామని అమెరికా వెల్లడించింది. వాటిలో కీలకమైన కమాండ్ సెంటర్లు, సైనిక ప్రధాన కార్యాలయాలు, క్షిపణి కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల వంటివి ఉన్నట్టు పేర్కొంది. ఇరాన్‌లో మృతుల సంఖ్య 1,332కు పెరిగినట్టు ఐరాసలో ఆ దేశంలో రాయబారి ఆమిర్ సయీద్ ఇరవనీ తెలిపారు. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై తీవ్రస్థాయిలో ప్రతి దాడులకు దిగింది. దుబాయ్ విమానాశ్రయంపై మరోసారి డ్రోన్ దాడి చేసింది. దాంతో రన్‌వేకు అతి సమీపంలో పలుచోట్ల పొగ భారీగా పైకెగసిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. బాంబు సైరన్లు మోగడంతో ప్రయాణికులు విమానాశ్రయంలోని ట్రెయిన్ టన్నెళ్లలోకి పరుగులు తీశారు. విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులు కొద్ది గంటల పాటు నిలిచిపోయాయి. దుబాయ్‌వ్యాప్తంగా పలుచోట్ల భారీ పేలుళ్లు విన్పించాయి. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోనూ ఓ సైనిక విమానాశ్రయంపై డ్రోన్ దాడి జరిగింది. అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ దాడులను మరింత తీవ్రతరం చేసింది. తూర్పు ప్రాంత నగరమైన నబిషిట్, పరిసరాల్లో కనీసం 47 మంది వాటికి బలయ్యారని లెబనాన్ ఆరోగ్య శాఖ పేర్కొంది. 40 మందికి పైగా గాయపడ్డట్టు తెలిపింది. తమ దేశంలో ఇప్పటిదాకా మృతుల సంఖ్య 300 దాటినట్టు వెల్లడించింది. హెజ్బొల్లా దాడుల్లో తమ సైనికులు ఐదుగురు గాయపడ్డట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్లో ఇద్దరు మరణించినట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులను ఎదుర్కొనే క్రమంలో గల్ఫ్ దేశాలపైనా దాడులకు దిగినందుకు వాటికి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణలు తెలిపారు. తమకసలు వాటిపై దండెత్తే ఉద్దేశమే లేదన్నారు. "ఆ దేశాల నుంచి తమపై దాడులు జరిగితే తప్ప ఇకనుంచి వాటిపై దాడికి దిగబోం. మా నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది"అని ప్రకటించారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసినట్టుగా ఆ దేశానికి లొంగిపోయే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ తమ మతిలేని దాడులను పూర్తిగా నిలిపేసేదాకా వాటిని తీవ్రస్థాయిలో ప్రతిఘటిస్తూనే ఉంటామని ప్రకటించారు. కానీ ట్రంప్ మాత్రం ఇరాన్ ఇప్పటికే పూర్తిగా ఓడిపోయిందని చెప్పుకొచ్చారు. పెజెష్కియాన్ ప్రకటనే అందుకు నిదర్శనమన్నారు.

## కొత్తగా ఆలోచించే వారి కోసం క్రియేటివ్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉండవని, అక్కడ డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ వంటి భవిష్యత్ ఆధారిత రంగాలు కొలువుదీరుతాయని స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిలో 'గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్'ను ఏర్పాటు 'చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ్రారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో 'సాంకేతికత - సుపరిపాలన - భవిష్యత్తు' అనే అంశంపై చంద్రబాబు ప్రసంగించారు. 2016 నుంచి జరుగుతున్న ఈ సదస్సుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న చంద్రబాబు, ఏపీని 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ డెస్టినేషన్'గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏఐ డేటా సెంటర్లతో పాటు, ఆరోగ్య రంగంలో డ్రోన్ అంబులెన్సులు వంటి విప్లవాత్మక మార్పులు ఏపీలో ఇప్పటికే రియాలిటీలోకి వచ్చాయని గుర్తుచేశారు. పెట్టుబడుల కోసం వచ్చే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తూ, ఏపీని వ్యాపార అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దామని వివరించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమీలో దేశం సాధించబోతున్న ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ (ూ×) వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' (తిరుగు వలస) ప్రారంభమవుతుందని ఆయన జోస్యం చెప్పారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గణపతి కూడా లొంగిపోవాలి.. ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రైఫిళ్లు ఉన్నాయి. వీటితో పాటు 5,205 తూటాలు, 9ఎఎ పిస్టల్స్ , ఇతర పేలుడు పదార్థాలను కూడా వారు సమర్పించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక రీజినల్ కమిటీ సభ్యుడు, 10 మంది డివిజనల్ కమిటీ సభ్యులతో పాటు 46 మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మావోయిస్టుల లొంగుబాటును సాదరంగా ఆహ్వానించారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా చర్చల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. లొంగిపోయిన వారందరి ఆర్థిక , ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పూర్తి హామీ ఇస్తుందని, సొంత గ్రామాల్లో వారు స్థిరపడటానికి ఇళ్ల నిర్మాణంతో పాటు తగిన ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అజ్ఞాతంలో ఉన్న ఇతర మావోయిస్టులు, ముఖ్యంగా కీలక నేత గణపతి వంటి వారు కూడా బయటకు రావాలని, ఆయన ప్రాణాలకు , ఆరోగ్యానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని సీఎం ఒక బహిరంగ పిలుపునిచ్చారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచనల మేరకు ఆయుధాలతో లొంగిపోయే వారికి అత్యుత్తమ పునరావాసం కల్పిస్తామని, ప్రజాస్వామ్య పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించుకుందామని సీఎం స్పష్టం చేశారు.




## రాష్ట్రపతిని అవమానించడం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి పరిణామం ఇప్పుడూ జరగలేదని చెప్పారు. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హద్దులూ దాటేసిందని ధ్వజమెత్తారు. బెంగాల్‌లో రాష్ట్రపతి పాల్గొన్న సంథాల్ సదస్సు వేదికను రాష్ట్ర ప్రభుత్వం హఠాత్తుగా మార్చేసింది. ఈ విషయాన్ని ద్రౌపదీ ముర్ము తప్పుపట్టారు. తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. అలాగే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె మంత్రివర్గ సభ్యులు కూడా తన పర్యటన సందర్భంగా హాజరు కాకపోవడాన్ని ముర్ము ఆక్షేపించారు. ఈ పరిణామాలపై మోదీ శనివారం 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రపతి పదవి రాజకీయాలకు అతీతం అని గుర్తుచేశారు. ఆ పదవికి ఉన్న ప్రతిష్టను ఎల్లప్పుడూ గౌరవించాలన్నారు. బెంగాల్ ప్రభుత్వ చర్యతో ప్రజాస్వామ్యవాదులు, గిరిజనుల మనోభావాలు గాయపడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజన మహిళ అయిన ద్రౌపదీ ముర్ము ఆవేదన విని దేశ ప్రజల హృదయాలు బాధతో నిండిపోయాయని పేర్కొన్నారు. రాష్ట్రపతిని కించపర్చారని, దీనికి బెంగాల్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని మోదీ తేల్చిచెప్పారు. బెంగాల్ ప్రభుత్వానికి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఇకనైనా సద్బుద్ధి కలుగుతుందని ఆశిస్తున్నట్లు స్పష్టంచేశారు. సంథాల్ సంస్కృతిపై జరిగిన గొప్ప సదస్సును బెంగాల్ సర్కార్ తేలిగ్గా తీసుకోవడం దురదృష్టకరమని ప్రధానమంత్రి వెల్లడించారు.

**రాష్ట్రపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తారా?: మమత**

బీజేపీ సలహా మేరకే రాష్ట్రపతి ముర్ము నడుచుకుంటున్నారని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విమర్శించారు. మణిపూర్, చత్తీస్‌గఢ్‌లో గిరిజనులపై దాడులు జరిగితే ముర్ము ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బెంగాల్‌లో గిరిజనుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని రాష్ట్రపతి ఆరోపించడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తారా? అంటూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రపతి పట్ల తమకు ఎనలేని గౌరవం ఉందన్నారు. ముర్ము పాల్గొన్న సదస్సు వేదికను మార్చేసిన సంగతి తనకు తెలీదని మమత చెప్పారు. ఆ సదస్సును ఎవరు నిర్వహించారో, ఎవరు నిధులిచ్చారో తెలియదని అన్నారు. రాష్ట్రపతి ఏడాదికి ఒకసారి బెంగాల్‌కు వస్తే తాను స్వాగతిస్తానని పేర్కొన్నారు. కానీ, తరచుగా వస్తూ ఉంటూ ప్రతిసారీ స్వాగతించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఎల్లప్పుడూ రాష్ట్రపతి వెంట ఉండడమే మా పనా? అని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో గిరిజనుల ఓట్లు తొలగించిన విషయం ముర్ముకు తెలుసా? అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి రాష్ట్రపతిని బీజేపీ ఉపయోగించుకుంటోందని మమతా బెనర్జీ ఆరోపించారు.

## కర్ణుడు కాదు కుంభకర్ణుడు, మహాక్రూరుడు

(మొదటి పేజీ తరువాయి)

తన కవచ కుండలాలను కూడా దానం చేసిన త్యాగధనుడని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని అన్నారు. రేవంత్ రెడ్డి కర్ణుడిలాంటి వాడే అయితే రైతు బంధు ఏది, ఇళ్లు కూలగొట్టి విధ్వంసం సృష్టించడం ఎందుకని నిలదీశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా మారిస్తే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్, ఆరు గ్యారెంటీ హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసానికి కేరాఫ్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విమర్శలు చేయడంపై ఉన్న దృష్టి రైతుల కష్టాల మీద లేదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా పేరుతో, మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేదల ఇళ్లను కూల్చుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని కుంభకర్ణుడితో పోల్చవచ్చని హరీశ్ రావు అన్నారు. ఎందుకంటే ఎన్నికలు రాగానే ఆయన నిద్రలేస్తారని, ఎన్నికలయ్యాక కేసీఆర్, బీఆర్ఎస్ మీద నిందలు వేయడమే రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు వేసిందని గుర్తు చేశారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### ::: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**ఆమనగల్లు, మార్చి 07 అక్షర గళం):** రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా.. ఆరోగ్య శాఖ సూచనల మేరకు స్పెషలిస్టులతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే.. రంగారెడ్డి డిఎంహెచ్ఓ లలిత దేవి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వినోద్, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో చేసిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సీఎం శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను స్పెషలిస్ట్ వైద్యులకు తెలిపి వైద్య సహాయం పొందాలని సూచించారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంత ఖర్చైన భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మైమున బేగం, నాగరాజు, డెంటల్ డాక్టర్ జయశ్రీ, విజయలక్ష్మి, స్పెషలిస్ట్ వైద్యాధికారులు ఆయేషా ముబీన్, అమృష, వైశాలి, వెంకటరామిరెడ్డి, కిరణ్ రెడ్డి, సిబ్బంది తిరుపతి రెడ్డి, వేణు, యేసుమని మరియు మార్కెట్ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎనుమల్ల రమేష్, మొక్తల వెంకటయ్య, నాగిళ్ళ జగన్, దుడ్డు ఆంజనేయులు యాదవ్, మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, ధోలి, నిరంజన్, అనిత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మెకానిక్ బాబా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, ఎంగలి ప్రసాద్, అప్పం శ్రీను, కుమార్ గౌడ్, కాలే మల్లయ్య, దుడ్డు కృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.



## సకల సదుపాయాలతో ఆసుపత్రి నూతన భవన నిర్మాణం

### ::: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యాధునిక సదుపాయాలతో నూతన భవనం నిర్మిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శనివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజల కు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి, మార్కెట్ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎనుమల్ల రమేష్, మొక్తల వెంకటయ్య, నాగిళ్ళ జగన్, దుడ్డు ఆంజనేయులు యాదవ్, మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, ధోలి, నిరంజన్, అనిత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మెకానిక్ బాబా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, ఎంగలి ప్రసాద్, అప్పం శ్రీను, కుమార్ గౌడ్, కాలే మల్లయ్య, దుడ్డు కృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు

### ::: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కడ్తాల్ మండలం కొండ్రిగానిబోడ్ తండా గ్రామ పంచాయతీలో లబ్ధిదారులు బాణావత్ మెగ్య మరియు బాణావత్ రాములు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆయన శనివారం కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడారు.. బీఆర్ఎస్ హయాంలోనూ పేదలకు ఇళ్లు మంజూరు చేసిన దాఖలాల్లేవన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. పేదలు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, తండా సర్పంచ్ బాణావత్ బిక్కు శారద నాయక్, ఉప సర్పంచ్ సభావత్ యశోద రాజు, కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, కడ్తాల్ ఉపసర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, అధికారులు సీఈవో కృష్ణారెడ్డి, హౌసింగ్ బోర్డ్ అధికారులు పీడీ చంప్లా నాయక్, డీఈ శైలజ, ఏఈ క్రాంతి, ఎంపీడీవో సుజాత, తండా సెక్రటరీ కుమార్ మరియు నాయకులు గురిగళ్ళ లక్ష్మయ్య, శ్రీను, శంకర్, నెజ్య నాయక్, రామకృష్ణ, చందోజీ, రమేష్, సేవ్య, ఇమ్రాన్ బాబా, బోసు రవి, రాజేందర్ గౌడ్, రంగా, హరి తదితరులు పాల్గొన్నారు.




## మహిళే.. సమాజాన్ని నడిపే శక్తి

### ::: వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి

**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** అమ్మగా, అక్కగా, భార్యగానే కాకుండా.. సమాజాన్ని నడిపే శక్తి మహిళల్లోనే ఉందని ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని అరబిందో హైస్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైస్ చైర్మన్ తల్లోజు గీత, కౌన్సిలర్ ధోలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గీత మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు శాస్త్రవేత్తలుగా, సైనికులుగా, రాజకీయ నేతలుగా.. అన్నిరంగాల్లో ప్రతిభ చూపుతూ ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలకు అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారని చెప్పారు. మహిళల్లో ఓర్పు ఎక్కువగా ఉంటుంటదన్నారు. ఆడపిల్లలను చదివించే బాధ్యతను పురుషులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ సుధీర్ రెడ్డి, అకాడమిక్ అడ్వైసర్ ప్రేమకుమారి, ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయ బృందం రాధ, సునీత, సౌమ్య, సౌజన్య, ప్రియాంక, సింధు, లావణ్య, ప్రేమలత, శైలజ, సంధ్య, భార్గవి, మహిళ తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు లయన్స్ క్లబ్‌కు అవార్డులు

**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** లయన్స్ క్లబ్ జిల్లా 320 ఏ రీజియన్ 1లో వైలెట్ రీజియన్ సమావేశం గోవాలోని పనాజీలో రేజింత బై వాచ్ రిసార్ట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కు అవార్డుల పంట పండిందని క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. రీజియన్ చైర్ పర్సన్ లయన్ సంపతి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కు 12 అవార్డులు లభించాయి. అత్యుత్తమ క్లబ్ గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఎంపికయింది. ఉత్తమ అధ్యక్షుడిగా లయన్ కే గోవర్ధన్ రెడ్డి, ఉత్తమ కార్యదర్శిగా గంప శ్రీనివాసులు, ఉత్తమ కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ అత్యుత్తమ పిఆర్ఓగా ఎమ్ఏ పాషా భాయ్ అవార్డు, ల్యాబ్ టెక్నీషియన్ లయన్ బి. సంపత్ కుమార్ అవార్డు, లయన్స్ క్లబ్ సమన్వయకర్త వీర బొమ్మ బిక్షపతి అవార్డు, పర్మినెంట్ ప్రాజెక్టు, మీల్స్ అండ్ వీల్స్, కంటి వైద్య శిబిరాలు మెగా వైద్య శిబిరాలు ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేసినందుకుగాను ఈ అత్యుత్తమ అవార్డులు లభించాయని వారు పేర్కొన్నారు. 2025 - 2026 సంవత్సరానికి గాను సేవలు అందించినందున రీజియన్ లో అవార్డులకు ఎంపిక చేసిన సిబ్బందికి సభ్యులకు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్క లయన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు మల్టిపుల్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి చైర్మన్, మాస్టర్ ఆఫ్ షేర్మని, డాక్టర్ వి దామోదర్ రెడ్డి, రీజియన్ కార్యదర్శి పి వెంకట్ రెడ్డి, చార్టర్ నైట్ చైర్మన్ కండె ఓంకారం, కే రామిరెడ్డి, జిల్లా చైర్మన్లు ఏన్నం హరికాంత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎం చంద్రశేఖర్, బి. వెంకటేష్, అర్థం మనోహర్, డాక్టర్ సి వెంకట్ రెడ్డి, విష్ణువాస్ రెడ్డి, లయన్ గీతా నరేందర్ రెడ్డి, లయన్ చెన్న కిషన్ రెడ్డి, పారిజాత, సమన్వయకర్త వీరబ్రహ్మ బిక్షపతి, లయన్ సభ్యులు సంపత్ కుమార్, పిప్పల్ల వెంకటేష్, దూదే రాజేందర్, చేగురి వెంకటేష్, వెంకటస్వామి, గుజ్జరి నరసింహ, కటిక శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న విజయ్ రాథోడ్

**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ కి చెందిన ఇస్లావాత్ బాజా స్వామి కుమారుడైన అరుణ్ వివాహం చుక్కపూర్ గేటు సమీపంలో ఉన్న ఆర్.సి కన్వెన్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ వార్డు సభ్యులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ప్రేమ, సౌభాగ్యం, ఆనందాలతో నిండాలని ఆశీర్వదించారు. వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట మాజీ సర్పంచ్ హేమి పత్య నాయక్, అంబర్ సింగ్, వార్డు మెంబర్లు సీతారాం నాయక్, కవిత మణిపాల్, భాస్కర్ నాయకులు మల్లు. శ్యామ్, శంకర్, సీతారాం, టిల్లు దేవ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవం

### మహిళలకు ఘనంగా సన్మానం



**కల్వకుర్తి మార్చి 7 (అక్షరగళం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు కెపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజం లేదని సమాజ అభివృద్ధిలో సంపద సృష్టిలో మహిళల శ్రమ చాలా విలువైనదని అన్నారు.వ్యవసాయ కూలీలుగా స్కీము వర్కర్లుగా అసంఘటిత రంగ కార్మికులలోపెద్ద ఎత్తున మహిళలు ఉన్నారని వారికి శ్రమకు తగిన ఫలితం లేదని శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. పని ప్రదేశంలో భద్రత లేదని అనేక రకాల వివక్ష ఇప్పటికీ ఎదుర్కొంటున్నారని అన్నారు.మంత్రులుగా ,కలెక్టర్లుగా, సైంటిస్టులుగా, డాక్టర్లుగా ఇంజనీర్లుగా అనేక రంగాలలో పురుషులకంటే ఎక్కువ ప్రతిభ ఘనపరిచినప్పటికీ పురుషాధిక్యత కలిగిన మన సమాజంలో వారికి అడుగడుగునా అవమానాలు ఎదుర్కోవటం తప్పడం లేదని పని ప్రదేశంలో లైంగిక వేధింపులు ఒంటరిగా బయటికి వెళ్ళలేని పరిస్థితి నేటికీ ఉన్నదని పాలకవర్గాలు తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టకుండా మహిళా సాధికారత సాధించటం అసాధ్యమని అన్నారు.సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల ఉపాధ్యక్షురాలు బాలమైసమ్మను అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీమాజీ అధ్యక్షురాలు గున్నమ్మ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి పద్మ కోశాధికారి జయమ్మ నాయకురాలు అరుణ శివలీలా,కృష్ణవేణి ,నారాయణమ్మ, ఆశ యూనియన్ నాయకురాలు సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



## గుర్కా మంగమ్మకు నివాళులర్పించిన దశరథ్ నాయక్

**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ (93) మంగళవారం కన్నుమూశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. శనివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి స్వగృహంలో వెళ్లి మాతృమూర్తి మరణం పట్ల కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ గుర్కా మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కన్నతల్లి మరణంతో శోకతప్తులైన జైపాల్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా పలకరించడం జరిగింది. ఆయనవెంట మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, డైరెక్టర్ జోగు వీరయ్య, కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు మంగళపల్లి నరసింహ, కోట్యా హెచ్ఆర్ మహేష్, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మహిళలకు భద్రత కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు కృషి

### ::: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి







అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం కెపిహెచ్ బి లోని జెఎన్టియూ ఆడిటోరియంలో వుమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డిజిపి చారు సిన్హా ఐపిఎస్, పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "స్టాండ్ విత్ హర్" కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, హైదరాబాదు పోలీస్ కమీషనర్ సజ్జనార్, హయ్యర్, స్కూల్ ఎడ్యూకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి యోగితారాణా, మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఎం రమేష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, సైబరాబాదు మున్సిపల్ కమీషనర్ సృజన, యూనిసెఫ్ ఛీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ జలాలీమ్ బిర్హాను టఫెస్సా, ప్రముఖ సిని నటుడు సాయి దుర్గ తేజ్, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకోవడం ద్వారా మన బాధ్యత తీరిపోదని, మన కుటుంబ సభ్యులకు జరిగే అసౌకర్యం గానీ అవమానం గానీ మనం ఏ విధంగా ఆలోచన చేస్తామో, సమాజంలో ప్రతి మహిళల పట్ల కూడా మనం అదే విధంగా ఆలోచన చేసి దానికి అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో మహిళల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించడం అలవాడాలన్నారు. మహిళల పట్ల మనమందరం .స్టాండ్ విత్ హర్ అని ఆలోచించి ఒక బాధ్యతగా తీసుకుంటే ఖచ్చితంగా నూటికి నూరు శాతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ అందించడం కష్టం కాదన్నారు. ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పురావాలన్నారు. మహిళల రక్షణ కోసం తెలంగాణ యువకులు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా నిలబడి మనం ఎంత విజయం సాధించినా మహిళలను ఆర్థికంగా నిలబెట్టినప్పుడే ఆ కుటుంబము, ఆ రాష్ట్రము, ఆ దేశము ఆర్థికంగా బలపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం 2034కి 1 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ, 2047కి 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ రీచ్ అవ్వాలి అని అంటే సమాజంలో సగభాగమైన ఆడపిల్లలకు రక్షణ ఉండాలని, రక్షణ ఉన్న ఆడపిల్లలు ఆర్థికంగా ఎదగాలి, ఆర్థికంగా ఎదగాలి అంటే వాళ్ళు చదువుకోవాలి. వంటింటి కుందేళ్ళుగా ఇంటికే పరిమితం కాకుండా వాళ్లలో ఉన్న శక్తి నైపుణ్యాన్ని ఈరోజు వాళ్ళు అభివృద్ధి చేసుకొని తెలంగాణ ఎకానమీలో వాళ్ళని భాగస్వాములను చేయాలన్నదే మా ప్రభుత్వం యొక్క ఆలోచన అన్నారు. ఈరోజు ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశాన్నైనా చూడండి, ఏ దేశంలో అయితే మహిళలు ఇంట్రప్రెన్యూర్స్‌గా, మహిళా ఎంప్లాయీస్‌గా, మహిళలు సైంటిస్టులుగా లేకపోతే డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుగా రాణించారో ఆ దేశమే ఆర్థిక పురోగతి సాధించినాయని, తెలంగాణ రాష్ట్రం కూడా ఆర్థిక పురోగతి వైపు వేగంగా ప్రయాణం చేస్తుందన్నారు. మహిళలు ఇంకా రాణించాలి, ధైర్యంగా వాళ్ళు ఉద్యోగ ఉపాధి అవకాశాలను నిర్వహించాలి అని అంటే ఆ మహిళలకు రక్షణ ఉండాలి, ఆ రక్షణ కలిగించే బాధ్యత చట్టాలు చేయడమో పోలీసుల పహారాలు కాయడమో సరిపోదు, మనమందరం కూడా సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మనమందరం కూడా ఆ రక్షణ కల్పించినప్పుడు ఎవరైనా ఏదైనా వాళ్ళకి ఇబ్బంది కలిగించినప్పుడు వారికి అండగా నిలబడి సహాయమందించాలన్నారు. నాకెందుకులే అని చూసి చూడనట్టు ఉండటం కూడా ఒక రకంగా నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నామని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుతో, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించి వారికి శిల్పారామం వద్ద దుకాణ సముదాయాన్ని కేటాయించామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించి మహిళలు అదానీ, అంబానీలతో పోటీపడేలా చర్యలు చేపట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశామని, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకుంటూ, మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి మహిళా శక్తి స్ఫూర్తిని చాటామన్నారు. మహిళా శక్తిపై రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని, దేశంలోనే తెలంగాణను మహిళలకు అంత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే స్టాండ్ విత్ హర్ కార్యక్రమం తీసుకున్నామన్నారు.

## యూఎస్ఏ స్టేట్ ఆఫ్ డెలావేర్ గవర్నర్...

# మాట్ మేయర్ హైదరాబాద్ పర్యటన

### డాక్టర్ ఏఎస్ రావు విగ్రహానికి ఘనంగా నివాళులు

### డాక్టర్ ఏఎస్ రావు మనవరాలు, సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆఫ్ డెలావేర్ చారుని పాటిబండ





కాప్రా,మార్చి 07,(అక్షర గళం) : అమెరికాలోని డెలావేర్ రాష్ట్ర గవర్నర్ మ్యాట్ మేయర్ అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్ నగరానికి వచ్చారు. ఆయనతో పాటు ఆ రాష్ట్ర కార్యదర్శి , ఈసీఐఎల్ సంస్థ ఫౌండర్ డాక్టర్ ఏఎస్ రావు మనమరాలు చారుణి పాటిబండ సాంచెజ్, గవర్నర్ సతీమణి డా. లారీన్ మేయర్, అమెరికా దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు, పరిశోధకులతో కూడిన ప్రతినిధి బృందం కూడా నగరానికి చేరుకుంది.శనివారం నగరంలోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రధాన ద్వారం వద్ద సంస్థ స్థాపకుడు డా. ఏ.ఎస్. రావు విగ్రహానికి మ్యాట్ మేయర్ , చారుణి పాటిబండ, డాక్టర్ ఏఎస్ రావు కూతురు , అల్లుడు సుగుణ కుమారి పాటిబండ, పాటిబండ శర్మ తదితరుల బృందం పుష్పమాల వేసి నివాళులు అర్పించారు. డా. ఏ.ఎస్. రావు దేశానికి శాస్త్ర సాంకేతిక రంగంలో చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రతినిధి బృందం సంస్థ కార్యకలాపాలు, పరిశోధనల గురించి వివరాలు తెలుసుకుంది.హైదరాబాద్ నగరం ఐటీ, ఔషధ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, డెలావేర్ రాష్ట్రంతో వ్యాపార, పరిశోధన, పెట్టుబడి అవకాశాలను మరింత విస్తరించేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని ప్రతినిధి బృందం తెలిపింది.ఈ సందర్భంగా డా. ఏ.ఎస్. రావు మనవరాలు చారుణి పాటిబండ సాంచెజ్ మాట్లాడుతూ... తాతగారి ఆశీర్వాదం కోసం ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి కృషి చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. అమెరికాభారత దేశాల మధ్య విద్య, పరిశోధన, పెట్టుబడుల రంగాల్లో సహకారం పెంపొందించడంపై కూడా ఈ పర్యటనలో చర్చలు జరగనున్నట్లు తెలిసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈసీఐఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా.అనీష్ కుమార్ శర్మ,డైరెక్టర్ టెక్నికల్, పీకే చక్రబోర్టీ డైరెక్టర్ (ఫైనాన్స్) ఈసీఐఎల్ అధికారులు, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తుర్కలపల్లికి మహిళా సంఘం భవన నిర్మాణం

### ::: గ్రామ సర్పంచ్ లలిత శేఖర్ రెడ్డి



కల్వకుర్తి మార్చి 7 (అక్షర గళం): : కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామ పంచాయతీకి కల్వకుర్తి ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో రూపాయలు 10 లక్షలతొ మహిళా సంఘం నూతన భావన నిర్మాణం మంజూరైనట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సర్పంచ్ లలితా శేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం తురకలపల్లి లో మహిళా సంఘం భవన భూమి పూజ చేసినట్లు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మహిళా సంఘం భవనం కోసం గ్రామానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రభుత్వానికి ఉదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతామని అన్నారు ఈ సందర్భంగా భవన నిర్మాణం కోసం భూమి గ్రామ పంచాయతీకి విరాళంగా భూమిని ఇచ్చిన వంగూరు బ్రదర్స్ సర్పంచ్ లలితా శేఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు. కల్వకుర్తి ఏ ఈ గ్రామ వార్డు సభ్యులు మొగులాన్ శివప్రసాద్ నీలమ్మ వెంకటయ్య విభజన కాంగ్రెస్ నాయకులు అన్వత్ పాషా మట్ట కృష్ణయ్య వెంకటయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ సాగుతోనే భావితరాలకు రక్షణ

**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** రైతులు రసాయన ఎరువులను వీడి, ప్రకృతి సిద్ధమైన సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి భావితరాల భవిష్యత్ ను కాపాడాలని ఆమనగల్లు డివిజన్ వ్యవసాయ అధికారి శోభారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతులు రసాయన ఎరువులను వీడి పూర్వకాలపు పద్ధతుల ద్వారా పంటలను సాగు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ లు బాలకృష్ణ, మీనాక్షి, ప్రభావతి, భూదేవి తదితరులు ఉన్నారు.



## ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటా

### ::: జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, మార్చి 07 (అక్షర గళం):** ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటానని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన లండం పోశయ్య ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న తల్లోజు ఆచారి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అంగడి బజార్ హనుమాన్ దేవాలయంలో ప్రతిరోజు ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ సేవలు అందిస్తున్న పోశయ్య మరణం బాధాకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం తరఫున బాధిత కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు శ్రీకాంత్ సింగ్, విజయ్ కృష్ణ, ప్రశాంత్, నిరంజన్, వెంకటయ్య, మహేష్, మల్లయ్య, అల్లాజీ, రవి గౌడ్, రవి రాథోడ్, పాతకోట శ్రీశైలం, వంశీ, ఆనంద్, శివ యాదవ్, సాయి తదితరులు ఉన్నారు.



## ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడి

**ఆమనగల్లు,మార్చి 07 (అక్షర గళం):** కడ్తాల్ మండలం వాసుదేవపూర్ శివారులోని ఓ కోళ్ల ఫారంపై శుక్రవారం రాత్రి ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన 900 కేజీల నల్ల బెల్లం 100 కేజీల పటిక 10 లీటర్ల సారాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ నిల్వలకు సంబంధించి డిండి మండలానికి చెందిన ఆర్.రమేష్ పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ తెలిపారు. ఈ దాడులలో ఇన్స్పెక్టర్ బాలరాజ్, ఎస్ఐ అరుణ్ కుమార్, ఎస్ఐ శంకర్, హెచ్సిలు చిన్న గౌడ్, నర్సింహా, ఈసీ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ జి కె లో నేడు మెగా ఉచిత వైద్య శిబిరం




**కీసర, మార్చి 07, (అక్షరగళం) :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ జి కె కాలనీ డా.గొల్లూరి రాజు అన్నారు.కీసర సర్కిల్ -1 దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో డా.గొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆదివారం బస్తి దావఖాన ఎదురుగ విజయ ట్రావుమా కేర్ సెంటర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్యం శిబిరం నిర్వహించున్నునారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విజయ ట్రావుమా కేర్ సెంటర్ హాస్పిటల్ నిర్వహించే ఈ మెగా ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయమని, ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతాయని,ఈ అవకాశాన్ని అహ్మద్ గూడ,డబుల్ బెడ్ రూమ్, ఆర్ జి కె కాలనీ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

## వెల్దండ ఎంపీడీవోగా ఈసం కృష్ణయ్య



**వెల్దండ మార్చి 06 (అక్షరగళం) :** వెల్దండ మండల ఎంపీడీవో గా శనివారం ఈసం కృష్ణయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ విధులు నిర్వర్తించిన సత్యపాల్ రెడ్డి ఊర్కొశీడ మండలానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఊర్కొశీడ మండలంలో ఎంపీడీవో గా పనిచేస్తున్న ఈసం కృష్ణయ్య వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య బదిలీపై ఇక్కడికి వచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు కార్యాలయం సిబ్బంది ఎంపీడీవో కృష్ణయ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు

# విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల**





**కల్వకుర్తి మార్చి 7 (అక్షరగళం) :** సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ విద్యార్థులకు సూచించారు. శనివారం కల్వకుర్తి డిగ్రీ కాలేజీలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరికీ ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తోందని, విద్యార్థులు సెల్ ఫోన్ల వ్యామోహంలో పడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. అందరికీ ప్రపంచస్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను అందుబాటులోకి తీసుకొస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు మబ్బు రామరాజు, ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్, సర్పంచ్ లు రమేష్ నాయక్, రవిగౌడ్, కాంగ్రెస్ నాయకులుకరణ్, జంగయ్య, పదకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తిచేయాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం**



అక్షర గళం , కుత్బుల్లాపూర్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం అన్నారు. జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యల పై పోరాటం అనే నినాదంతో ప్రగతి నగర్ సర్కిల్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన దీక్ష నిర్వహించారు. ఈ నిరసన దీక్షను పాలభిందెల శ్రీనివాస్, పొన్నకంటి దస్తగిరి తో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు చేయించగా ముఖ్య అధితిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం హాజరయ్యారు,. అనంతరం వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యల పై సిపిఐ పోరాటం అనే నినాదంతో నిరసన దీక్ష నిర్వహించామన్నారు. నిజాంపేట్ సర్కిల్లో అంబీర్ చెరువు, తూర్క చెరువు, బైన్ చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట మొదలైన వాటిలో గుర్రపు డెక్కలు పెరగడం వల్ల వాటిని ఆసరా చేసుకొని దోమలు విపరీతంగా ప్రజల పై దాడి చేస్తున్నాయి అని గుర్తు చేశారు. ముందుగా గుర్రపు డెక్కలను తొలగించి తరువాత దోమలను నివారించాలి అని అన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో రోడ్లు , డ్రైనేజ్ పెండింగ్ పనులు పూర్తి చేయకపోవడం చాలా బాధాకరం అని దాని వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది అని అన్నారు. కనుక వెంటనే రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేయాలి అని అన్నారు. బస్తీ దావఖానాలలో డాక్టర్లు, నర్సుల కొరత వల్ల నిరూపయోగముగా వున్నాయి అని వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఎండ కాలం వచ్చింది కనుక ప్రజలకు మంచి నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తొంబై శాతం అక్షరాస్యత గల నిజాంపేట్ సర్కిల్లో గ్రంధాలయం లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గ్రామపంచాయితీగా ఉన్న నాటి నుండి ప్రతి సంవత్సరం ఇంటి పన్నులో గ్రంధాలయనికి పన్ను కట్టుకునే ప్రభుత్వాలు, అధికారులు ముక్కు పిండి పన్ను వసూలు చేశారు తప్ప గ్రంధాలయం కట్టాలని ఆలోచించలేదు అని గుర్తు చేశారు. వెంటనే గ్రంధాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ, బాచుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయనికి నలుగురు ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి వెళ్తే కనీసం కూర్చోడానికి స్థలం లేక పాత బాచుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయని వాడుతున్నారన్నారు. వెంటనే తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. నిజాంపేట్ సర్కిల్లో పని చేసే మున్సిపల్ కార్మికుల, చెత్త బండి నడిపే కార్మికుల, చిరు వ్యాపారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలరను పరిష్కారం చేయకపోతే నిజాంపేట్ సర్కిల్, రెవిన్యూ కార్యాలయాలు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత మేకల. నాగేష్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.కృష్ణ, ఆశి. యాదయ్య, బ్రహ్మానందం, కేశవులు, ప్రకాష్ , నాగేష్, శివ, కృష్ణ, గంగన్న, పి. సింధూరి, పి. కవిత తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోలీస్ విధులకు ఆటంకం కలిగించి దాడి చేసిన న్యాయవాదులను అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**::: కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి**





**కల్వకుర్తి మార్చ్ 7 (అక్షర గళం):** కల్వకుర్తి పట్టణంలో బ్లూ కోర్ట్ డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ లతోపాటు రెండవ ఎస్ ఐ రాజశేఖర్ పై మద్యం మత్తులో దాడి చేసి గాయపరిచిన ఇద్దరూ న్యాయవాదులను కుంభం రామకృష్ణ ఎస్ హెచ్ ఓ ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి శనివారం మీడియాకు తెలిపారు ఎస్సై కథనం ప్రకారం కల్వకుర్తి పట్టణంలో శనివారం తెల్లవారుజామున వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా సిటీ హోండా కారులో నలుగురు వ్యక్తులు ఫుల్ సౌండ్ తో పాటలు పెట్టుకుని వెళ్తుండగా పోలీసులు కారును ఆపమన్నప్పటికీ కూడా ఆపకపోవడంతో పోలీసులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా సైగలతో హెచ్చరించి పారిపోతుండడంతో ఈ సంఘటనను చూసిన టీ షాపు కొలుకుల రాజు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హైదరాబాద్ రోడ్డులోని పరిణయం ఫంక్షన్ హాల్ దగ్గర రెండు రౌండ్లు కారును సర్కిల్ గా తిప్పుతుండడంతో అనుమానం వచ్చి రెండవ ఎస్ఐ రాజశేఖర్ తో ఇద్దరు కానిస్టేబుళ్లు సార్ దగ్గరికి వెళ్లి డ్రైవర్ను ప్రశ్నించగా తన పేరు పృథ్వి అని కారు వెనక సీటులో కూర్చున్న అంకం అని చెప్పాడన్నారు మద్యం మత్తులో ఉన్న వారిని బ్రీత్ అనలైజర్ టెస్ట్ కు సహకరించాలని చెప్పగా డ్రైవర్ పృథ్వి పక్కన మరో వ్యక్తి అంకం ఇద్దరు కూడా ఊదము ఏం చేసుకుంటారో చేసుకోండి అని పోలీసులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా బ్రీతింగ్ టెస్ట్ ను సహకరించకుండా విధులను ఆటంకపరిచారు. దీంతో వారిని పోలీస్ స్టేషన్ ముందుకు తీసుకువచ్చి ఊదమని చెప్పగా డ్రైవర్ పృధ్వి ఊదగా మద్యం సేవించాడని తేలడంతో పోలీసులపై నాన్న బూతులు తిడుతూ మేము అడ్వకేట్లని మమ్మల్ని డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో అడ్డుకుంటారా అని కానిస్టేబుల్ కాలు తొక్కగా కుడి కాలు వేలుకు తీవ్రంగా గాయమైంది డ్రైవర్ పృథ్వి రెండవ ఎస్ ఐ రాజశేఖర్ పై చేతులతో కొట్టి దుబ్బడంతో అట్టి సంఘటనను గమనించిన వెంటనే పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ లక్ష్మణ్ వాచ్ పిసి ప్రతాప్ అక్కడికి వచ్చి విడిపించడానికి ప్రయత్నించగా సదరు వ్యక్తులు లక్ష్మణ్ ని చేతులతో దొబ్బారు డ్రంక్ అండ్ డ్రైవ్ కండిషన్ లో కారును వేగంతో నడపడమే కాకుండా కారులో పెద్ద సామెత పాటలను వింటూ వచ్చి పోయావాహనదారులకు న్యూసెన్స్ చేయడమే కాకుండా పోలీసుల విధులకు ఆటంకం కల్పించిన రెండవ ఎస్ ఇ ని లక్ష్మణ్ హెడ్ కానిస్టేబుల్ పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు నిందితులు ఇద్దరూ అడ్వకేట్లుగా పనిచేస్తున్నారని ఞా1 నిందితులు పసులూరి వింధ్యాల క్రాంతి పృధ్వి సామ్రాట్ పసులూరి నారాయణస్వామిఞా2 నిందితుడుగా కందుల అంకమ్మ రావు ది ప్రకాశం డిస్ట్రిక్ మెట్టపాలెం గుడ్లూరు మండలం అని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు .



# ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గపై నాన్ బెయిలబుల్ వారెంట్

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గకు రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. గతంలో సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు సిట్ అధికారులు ఈ కేసులో దర్యాప్తును లోతుగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గను ఈ కేసులో రెండవ నిందితురాలిగా (ఏ-2) చేర్చారు. ఈ మేరకు సిట్ అధికారులు రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేశారు. పోలీసులు సమర్పించిన ఛార్జిషీట్‌ను, సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. లక్ష్మీ దుర్గపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కోర్టు ఆదేశాలు వెలువడిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం లక్ష్మీ దుర్గ ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్యగౌడ్

**వెల్దండ మార్చి 07 (అక్షరగళం) :** వెల్దండ మండల మండల కేంద్రానికి చెందిన మట్ట రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడి వెల్దండ మండల కేంద్రంలోని ఎన్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మట్ట రామకృష్ణను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి వైద్యులను అడిగి తెలుసుకొని వైద్యులకు మెరుగైన వైద్య అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మట్ట శ్రీశైలం మట్ట భరత్ గౌడ్ మట్ట మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





## లింగరావుపల్లి సర్పంచ్ కాసు కృష్ణారెడ్డి చొరవతో తీరిన విద్యుత్ సమస్య

కల్వకుర్తి మార్చి 7 (అక్షర గళం): తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో రాజీవ్ గాంధీ కాలనీలో గత కొన్ని రోజులుగా లో వోల్టేజ్ సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బంది ఎదుర్కొన్నారు సమాచారాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాశి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని శనివారం విద్యుత్ ఉన్నత స్థాయి అధికారులతో సమస్యను దృష్టికి తీసుకురాగా 25 కెవి ట్రాన్స్ఫర్ ను మంజూరు చేయడంతో ట్రాన్స్ఫర్ ను బిగించి సమస్యలు లేకుండా పరిష్కరించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు .



## మున్సిపల్ చైర్ పర్సన్‌ను సన్మానించిన మహిళా ఉపాధ్యాయురలు

**యు టి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం**

**కల్వకుర్తి మార్చ్ 7 (అక్షర గళం):** కల్వకుర్తి పట్టణంలోని యు టి ఎఫ్ కార్యాలయంలో టి ఎస్ యు టి ఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాలకు ఉపాధ్యాయురాలు శాలు వాలతో ఘనంగా సత్కరించి పూల మొక్కలను ఇచ్చి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య జంగయ్య పరశురాములు చిన్నయ్య సిఐటియు జిల్లా అధ్యక్షుడు అంజనేయులు కెవిపిఎస్ నాయకులు పరశురాములు ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## నేడు ప్రజాకవి యుద్ధనౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ

**::: గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ**

**కల్వకుర్తి మార్చ్ 7 (అక్షర గళం):** కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా యుద్ధనౌక ప్రజల గొంతుక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ సభ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ శనివారం మీడియాకు తెలిపారు కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ప్రజాస్వామిక వాదులు కర్షకులు కవులు కళాకారులు విద్యార్థి యువజన సంఘాలు కుల ప్రజా సంఘాలు జర్నలిస్ట్ అడ్వకేట్స్ మహిళా సంఘాలు వివిధ రాజకీయ పార్టీ నేతలు గద్దర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహ ఆవిష్కరణ సవ్వను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..



వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?





రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!



విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు. పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు.ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కేల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు.షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళ్ళు ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు “వర్చువల్ అరెస్ట్”లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్ గోయల్ కు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి షిర్లీ ఖాతా కింద రూ.20 లక్షలు బదిలీ అయ్యాయని, సీబీఐ, ఈడీ వారి లావాదేవీలను పర్యవేక్షిస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో వారి భయాన్ని మరింత పెంచింది.

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం.ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.


### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియో 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో చైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు.

# కాలేయానికి ట్రాన్స్‌ప్లాంటేషన్ భరోసా

సాధారణంగా ఏదైనా ఒక శరీర భాగంలో కణాలు దెబ్బతింటే.. మళ్లీ అభివృద్ధి చేసుకోగల శక్తి ఆ అవయవాలకు ఉండదు. చర్మం తరువాత ఒక్క కాలేయానికి మాత్రమే ఆ సామర్థ్యం ఉంది. కాలేయంలో దాదాపు 70 శాతం దెబ్బతిన్నా.. తక్కిన భాగంతోనే తన విధులన్నిటినీ నిర్వహించగలుగుతుంది. అంతేకాదు, ఆ విధంగా దెబ్బతినడానికి కారణమైన అలవాట్లు, పరిస్థితులను మార్చుకోగలిగితే.. దెబ్బతిన్న భాగాన్ని కూడా తిరిగి ఆరోగ్యంగా మార్చుకునే శక్తి కాలేయానికి ఉంది. వ్యక్తి మరణించే వరకూ ఈ విధమైన పునరుత్పాదక శక్తి కలిగి ఉండటం కాలేయం గొప్పదనం. కాలేయం మనిషికి మంచి మిత్రుడు. తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి సరిచేసుకోవడానికి ఎంతో అవకాశం ఇస్తుంది. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారిపోతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది. కాలేయం రకరకాల వ్యాధుల వల్ల దెబ్బతింటుంది. వ్యాధులు, మద్యపానం వంటి అలవాట్ల వల్ల దెబ్బతిన్నా.. తొలిదశలో యథావిధిగా పనిచేస్తుంది. కానీ, వ్యాధులను నిర్లక్ష్యం చేసినా, నష్టం కలిగించే అలవాట్లను కొనసాగించినా.. లివర్ ఒక్కసారిగా కుప్పకూలిపోతుంది.

### కాలేయానికి వచ్చే వ్యాధులు

విపరీతమైన, దీర్ఘకాలపు మద్యపానం (నాలుగైదేండ్ల కన్నా ఎక్కువ), హెపటైటిస్ బి, సి వైరస్ ఇన్‌ఫెక్షన్ల వల్ల ఎక్కువ మందికి కాలేయ వ్యాధులు వస్తున్నాయి. ఈ కారణాల వల్ల మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోని పక్షంలో అది కాస్తా ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. వీటిలో హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు చాలా ప్రమాదకరం. దీనిలో హఠాత్తుగా కామెర్ల వ్యాధి సోకి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. కలుషితమైన నీళ్లు, తిండి వల్ల ఈ తీవ్రమైన హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌లు శరీరంలోకి చేరుతుంటాయి. చాలాకాలంపాటు మితిమీరి మద్యపానం చేయటం వల్ల కాలేయం తీవ్రంగా దెబ్బతింటుంది. లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది. ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోనాష్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి (చివరి), సి చైల్డ్ స్టేజ్‌లో కాలేయ కణాలు చాలా వరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. పిల్లల్లో కనిపిస్తున్న కాలేయ వ్యాధులు చాలా వరకు పుట్టుకతో వస్తున్నవే. శరీర ధర్మక్రియలకు సంబంధించినవే! విల్సన్ డిసీజ్, బైల్ డకట్స్ లేకపోవటం, కణితుల లాంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ రకమైన సమస్యలు ఉన్న పిల్లలకు భవిష్యత్తులో కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది. వ్యాధులతో కాలేయం దెబ్బతినటం అత్యంత ప్రమాదకరమైన అనారోగ్య పరిస్థితిని సృష్టిస్తుంది. అయితే అది వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త పడేందుకు అవకాశమూ ఉంది. కాలేయంలో తలత్తే సమస్యలను ముందుగానే గుర్తించగలిగితే శస్త్రచికిత్స అవసరం లేకుండా, కేవలం మందులతో వ్యాధిని నయం చేయవచ్చు. కానీ, నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఊహించనంత వేగంగా పరిస్థితి చేజారే ప్రమాదం ఉంది. అయితే, కాలేయం అసాధారణ పని సామర్థ్యం కారణంగా వ్యాధులు సోకినాడ లక్షణాలు వెల్లడి కావటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం కూడా పడుతుంది. సుదీర్ఘమైన ఈ సమయంలో కాలేయ కణాలు క్రమంగా మృతి చెందుతూ ఉంటాయి. దీంతో లివర్ స్కార్ (మచ్చలు లేదా సిరోసిస్) ఏర్పడుతుంటుంది. ఈ స్కార్ పూర్తిగా కాలేయాన్ని కప్పేసినప్పుడు రోగ లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోతుంది. కాలేయ క్యాన్సర్‌కు దారితీయగల



ప్రమాదం ఉన్న (దీర్ఘకాల మద్యపానం, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధి ఉన్న వారు) ఈ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియంట్ ఎలాస్టోగ్రఫీ) చేయించుకోవటం ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించవచ్చు. వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి దాని తీవ్రతను మూడు స్థాయిలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి 'చైల్డ్ పగ్ స్టేజెస్' అంటారు. 'ఎ' చైల్డ్ స్థాయిలోనే డాక్టర్ వద్దకు రాగలిగితే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్స చేసి పూర్తి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించవచ్చు.

మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్)స్థాయిల్లోనూ కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవడానికి అవకాశాలు ఉంటాయి. కాలేయం పరిస్థితి పూర్తిగా దిగజారిన దశతో పోలిస్తే ఈ మొదటి దశలో చికిత్సకు అయ్యే ఖర్చు కేవలం పది శాతాన్ని మించదని అంచనా. దురదృష్టవశాత్తు మనదేశంలో కాలేయ వ్యాధిగ్రస్తులలో అత్యధికులు 'బి' నుంచి 'సి' చైల్డ్ స్టేజీకి మారేక్రమంలో, 'సి' చివరి దశలో ఆస్పత్రులకు వస్తున్నారు. కాలేయ క్యాన్సర్ అంటే ఇదివరకు 90 శాతం మందికి మరణమే అనే భావన ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. ఇందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స, సర్జరీలతో క్యాన్సర్ కణితులను విజయవంతంగా తొలగించటం సాధ్యమవుతున్నది. క్యాన్సర్ కణితి 3-5 సెం.మీ. వరకూ ఉంటే ఆర్ఎఫ్ఏ, టీఏసీఈ లాంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు, మూడేండ్లలో మళ్లీ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైనపుడు ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణితులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చిన వారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేసి రక్షించవచ్చు. ఇటువంటి కేసులలో కాలేయ మార్పిడి సర్జరీలు 95 శాతం దాకా విజయవంతం అవుతున్నాయి.

### కాలేయ మార్పిడి

ఇటీవలి సంవత్సరాలలో కాలేయ వ్యాధుల చికిత్స అత్యాధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ విజయవంతం అవుతుండటంతో కాలేయ వ్యాధుల నుంచి బయటపడగలం అన్న నమ్మకం కలిగిస్తున్నాయి. వ్యాధుల వల్ల కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకున్నప్పుడు వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గం అవుతున్నది. ఈ ప్రక్రియలో దెబ్బతిన్న కాలేయాన్ని తీసివేసి, దాని స్థానంలో ఆరోగ్యకరమైన ఇంకో కాలేయాన్ని అమర్చుతారు. దీనిలో దాత నుంచి మొత్తం కాలేయాన్ని గానీ, కొంత భాగాన్ని గానీ సేకరించి అమరుస్తారు. చాలా సందర్భాలలో అవయవదానానికి అంగీకరించిన వ్యక్తి మృతి చెందిన వెంటనే సేకరించిన కాలేయంతోనే కాలేయ మార్పిడి సర్జరీలు చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో సజీవులైన వారు కూడా దాతలుగా ఉంటున్నారు. రక్తం గ్రూపు కలిసిన కుటుంబ సభ్యులు, సమీప బంధువులు తమ ఆప్తులను రక్షించుకునేందుకు తమ కాలేయంలో నాలుగో వంతు భాగాన్ని దానం చేస్తున్నారు. ఈ విధంగా కాలేయంలో కొంత భాగాన్ని పంచుకున్నప్పటికీ దాతలు తక్కిన కాలేయ భాగంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతున్నారు. కోల్పోయిన భాగాన్ని పునర్నిర్మించుకోగల శక్తి ఉన్నందున కొద్ది వారాలలోనే దాత కాలేయం పూర్వ పరిమాణానికి పెరుగుతుంది. అంటే దాత తాను పంచుకున్న కాలేయ భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగలుగుతారు. అదే సమయంలో స్వీకర్తలో కూడా కాలేయం పూర్తిస్థాయికి ఎదుగుతుంది. కాలేయానికి ఉన్న ఈ అద్భుతమైన సామర్థ్యం వల్ల ఏ వ్యక్తి అయినా కాలేయాన్ని దానం చేయటానికి వీలు కలుగుతున్నది. అయితే, ఆ వ్యక్తి రక్తం గ్రూప్, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తరువాత అది స్వీకర్తకు సరిపోతుందా, లేదా అని నిర్ధారిస్తారు. మద్యపానానికి, మత్తుమందుల (డ్రగ్స్)కు అలవాటు పడినా, సంక్రమణ వ్యాధులు (ఇన్‌ఫెక్షన్లు) సోకినా, గుండె-ఊపిరితిత్తులు-నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నా.. అలాంటి వారు కాలేయం దానానికి పనికిరారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనివాళ్లు, యాభై ఏండ్లలపు వయసున్న రక్త సంబంధీకులు ఎవరైనా కాలేయ దానం చేయవచ్చు. కాలేయ దాతలు దీర్ఘకాలంలో ఎలాంటి మందులు వాడాల్సిన అవసరం రాదు. బంధువుల్లో దాతలు ఎవరూ ముందుకురాని పక్షంలో లేదా ఆరోగ్యపరంగా అర్హతలు లేనట్లయితే కాలేయ మార్పిడి అవసరమైన వారు 'జీవన్ దాన్' పథకం కింద పేరు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. అంటే కాలేయ మార్పిడికి రెండు పద్ధతులు ఉన్నాయన్నమాట. మొదటిది, మరణించిన దాత (కెడావరిక్ డోనార్) దేహం నుంచి సేకరించిన దానిని అవసరమైన వారికి అమర్చటం. బ్రెయిన్ డెడ్ (మెదడు మాత్రం మరణించి) వెంటిలేటర్‌పై ఆధారపడిన వ్యక్తి శరీరంలోని ఇతర అవయవాలన్నీ జీవించే ఉంటాయి. వెంటిలేటర్ తొలగిస్తే ప్రాణం పోతుంది. అటువంటి వ్యక్తి నుంచి కాలేయాన్ని తొలగించి కాలేయ మార్పిడి అవసరమై ఎదురుచూస్తున్న వ్యక్తికి అమరుస్తారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న 'జీవన్ దాన్' సంస్థలో పేరు నమోదు చేసుకుని తమవంతు వచ్చేంత వరకూ వేచి చూడాల్సి ఉంటుంది. ఇక రెండో పద్ధతి ఆరోగ్యకరమైన కాలేయం ఉన్న వ్యక్తి ఎవరైనా తన కాలేయంలోని కొంత (దాదాపు 25 శాతం) దానం చేయటం. మార్పిడికి కాలేయం అందుబాటులోకి వచ్చిన వెంటనే వ్యాధిగ్రస్తుడిని ఆపరేషన్‌కు సిద్ధంచేస్తారు. బంధువు (లైవ్ డోనర్) నుంచి కాలేయం తీసుకుంటున్న పక్షంలో వేర్వేరు ఆపరేషన్ థియేటర్లలో ఒకేసారి ఇద్దరికీ సర్జరీ చేస్తారు. బ్రెయిన్ డెడ్ నుంచి కాలేయం సేకరిస్తున్నట్లయితే.. ఆ కాలేయం రాగానే శస్త్రచికిత్స మొదలుపెడతారు. కాలేయ మార్పిడి ఆపరేషన్ పూర్తికావడానికి నాలుగు నుంచి పద్నాలుగు గంటల వరకూ సమయం పడుతుంది. డాక్టర్ల బృందం ఒకటి వ్యాధిగ్రస్తుడి శరీరం నుంచి పనిచేయని కాలేయాన్ని తొలగిస్తుంటే, మరో వైద్యుల బృందం మంచి కాలేయాన్ని మార్పిడికి సిద్ధం చేస్తుంటుంది. ఇవి పూర్తికాగానే ఆరోగ్యవంతమైన కాలేయాన్ని రోగికి అమర్చే సర్జరీ జరుగుతుంది.

---

# బరువెక్కువా.. భద్రం!

ఊబకాయం.. అనేక అనర్థాలకు దారి తీస్తుంది. అధిక బరువుతో బాధపడేవారు ఫ్లూ, న్యుమోనియా వంటి వ్యాధులకు గురై మరణించే అవకాశం 70 శాతం అధికంగా ఉంటుందట. ది లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ఈ విషయాన్ని బయటపెట్టింది. యూకే, ఫిన్లాండ్ పరిశోధకులు తాజాగా ఓ అధ్యయనం నిర్వహించారు. యూకే బయోబ్యాంక్, ఫిన్నిష్ ట్విన్ కోహోర్ట్ నుంచి 5,40,000 మందికి చెందిన హెల్త్ డేటాను విశ్లేషించారు. ఈ సందర్భంగా అధిక బరువుతో ఉన్నవారు ఆసుపత్రిలో చేరడానికి, అంటు వ్యాధులతో మరణించడానికి 70 శాతం అధిక అవకాశం ఉన్నట్లు గుర్తించారు. ఇక అత్యంత తీవ్రమైన ఊబకాయం ఉన్నవారు.. మూడురెట్లు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.

**2023లో అంటువ్యాధుల వల్ల మరణించిన 54 లక్షల మందిలో 10.8 శాతం**

(6 లక్షల) మంది.. ఊబకాయ బాధితులేనట! బరువును నియంత్రణలో ఉంచుకోలేని వ్యక్తులు తీవ్ర అనారోగ్యానికి గురికావడం, విస్తృతశ్రేణి అంటు వ్యాధుల వల్ల చనిపోయే అవకాశం గణనీయంగా ఉన్నదని పరిశోధకులు వెల్లడిస్తున్నారు. ఇక ఊబకాయ బాధితులకు టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు రావడానికి కూడా ఆస్కారం ఎక్కువే! ఇవే కాకుండా, వివిధ రకాల క్యాన్సర్లు సోకడానికీ స్థూలకాయమే కారణమని పలు నివేదికలు స్పష్టం చేశాయి. ఊబకాయం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడమే కాకుండా, ఊపిరితిత్తుల సామర్థ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల ఇన్ఫెక్షన్లు సోకినప్పుడు పరిస్థితి త్వరగా విషమించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, ఊబకాయం వల్ల శరీరంలో క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్ అధికంగా ఉంటుంది. ఇది వైరస్‌లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని




తగ్గిస్తుంది. అధిక బరువు వల్ల ఊపిరితిత్తుల మీద ఒత్తిడి పెరిగి, గాలి పీల్చుకోవడం కూడా కష్టమవుతుంది. ఇది న్యుమోనియా వంటి స్థితిలో మరింత ప్రమాదకరంగా పరిణమిస్తుంది. కాబట్టి, ఊబకాయ బాధితులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని పరిశోధకులు సూచిస్తున్నారు. ఫ్లూ టీకాలను సకాలంలో తీసుకోవడం వల్ల ప్రమాద తీవ్రతను తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనీ, బరువు తగ్గడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అంటున్నారు. మొత్తంగా శరీరంతోపాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిస్తున్నారు.

---

# అవిసె గింజలను 30 రోజుల పాటు తిని చూడండి.. శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో గమనించండి..

అనేక పోషకాలను కలిగిన గింజల్లో అవిసె గింజలు ఒకటి. వీటిని సూపర్ ఫుడ్స్ అని కూడా పిలుస్తారు. ఈ గింజలు అనేక రకాల పోషకాలతో నిండి ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వీటిలో పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడం, జీర్ణక్రియ పనితీరు పెరగడం, రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండడం వంటి అనేక ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. అవిసె గింజలను క్రమం తప్పకుండా ఒక నెల పాటు తీసుకోవడం వల్ల శరీరంలో కలిగే మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. అవిసె గింజల వల్ల కలిగే ముఖ్యమైన లాభాల్లో జీర్ణక్రియ మెరుగుపడడం ఒకటి. అవిసె గింజలు ఫైబర్ తో నిండి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల పేగుల్లో కదలిక ఎక్కువగా ఉంటుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల క్రమరహిత పేగు నమూనాలతో వచ్చే ఇబ్బందులతో పాటు ఉబ్బరం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.అవిసె గింజల నూనె ప్రతిరోజూ ఒక నెల పాటు అవిసె గింజలను తీసుకోవడం వల్ల హృదయనాళ వ్యవస్థలో గణనీయమైన పెరుగుదల ఉంటుంది. డయాస్టొలిక్, సిస్టోలిక్ ఒత్తిడి తగ్గుతుంది. గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. అవిసె గింజల్లో ఉండే ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు, లిగ్నన్స్ అని పిలువబడే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్లాంట్ రసాయనాలు రక్తనాళాల్లో రక్తప్రవాహాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. ఈ గింజలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతో పాటు ధమనుల్లో అడ్డంకులు ఏర్పడకుండా ఉంటాయి. అలాగే డయాబెటిస్ లేదా ప్రీడయాబెటిస్ తో బాధపడే వారు భోజనంలో ఒక



చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఒకటి నుండి రెండు నెలల పాటు రోజుకు 10 నుండి 20 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. డయాబెటిస్ తో బాధపడే వారిలో రక్తంలో చక్కెర స్థాయిల్లో వచ్చే హెచ్చుతగ్గులను తగ్గించడంలో అవిసె గింజలు ఎంతో సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు.సేంద్రీయ విత్తనాలు

అవిసె గింజల్లో మొక్కల నుండి వచ్చే ఈస్ట్రోజన్ లాంటి సమ్మేళనాలు, లిగ్నన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల స్త్రీలలో హార్మోన్లు ఉత్తేజింపబడతాయి. మెనోపాజ్ లక్షణాలను తగ్గించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. స్త్రీలు ఈ గింజలను తీసుకోవడం వల్ల హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. సంతానోత్పత్తి అవకాశాలు మెరుగుపడతాయి. అవిసెగింజలను తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ గింజలు చర్మానికి మాయిశ్చరైజర్‌లా పని చేస్తాయి. చర్మాన్ని మృదువుగా చేయడంలో, జుట్టు కుదుళ్లను బలంగా చేయడంలో, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో ఈ గింజలు ఎంతో సహాయపడతాయి. అవిసె గింజలను ఒక నెల పాటు తీసుకోవడం వల్ల ఇటువంటి అనేక రకాల ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ గింజలు మొత్తం శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయని వీటిని ఆహారంలో భాగంగా తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

---



# కాఫీ.. మరిచిపోనివ్వదు దేన్ని!


కాఫీ.. ఇది కేవలం ఒక పానీయం మాత్రమే కాదు. కోట్లాది మందికి రోజును ఉత్సాహంగా ప్రారంభించే ఒక ఎనర్జీ డ్రింక్. మధ్యాహ్నం వేళ ఆవరించే మగతను వదిలించుకోవాలన్నా, పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలన్నా.. చాలామందికి కాఫీనే మొదటి చాయిస్. అయితే కాఫీ ప్రియులకు ఇప్పుడు సైన్స్ ఒక తీపి కబురు చెప్పింది. రోజూ కాఫీ తాగే అలవాటు ఉన్నవారిలో మతిమరుపు వచ్చే అవకాశాలు తకువగా ఉన్నాయని తాజాగా ఒక పరిశోధనలో తేలింది. ఇది ఏదో ఒకట్రెండు రోజులు చేసిన పరిశోధన కాదు.. ఏకంగా 37 ఏళ్ల పాటు సుమారు 1.3 లక్షల మంది ఆరోగ్య అలవాట్లను పరిశీలించి ఈ నిర్ధారణకు వచ్చారు. వయసు పెరిగే కొద్దీ మెదడు పనితీరు మందగించడం, ఆలోచనా సామర్థ్యం తగ్గడం వంటి న్యూరో డీజెనరేటివ్ సమస్యలను ఎదురోవడంలో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని వారు వెల్లడించారు. ఈ ప్రయోజనాలన్నీ కేవలం కెఫీన్ ఉన్న కాఫీ లేదా టీ తాగినప్పుడే కనిపిస్తాయి. కెఫీన్ లేని కాఫీ తాగిన వారిలో ఇలాంటి మార్పులేవీ కనిపించలేదు. కాఫీ తాగని వారితో పోలిస్తే, రోజూ పరిమితంగా తాగే వారికి జ్ఞాపకశక్తి సమస్యలు తకువగా ఉన్నాయని, వారు కాగ్నిటివ్ పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరిచారని ఈ నివేదిక వెల్లడించింది. కాఫీ మంచిది కదా అని గంటకో కప్పు తాగేస్తే ప్రయోజనం చేకూరకపోగా, నష్టం వాటిల్లుతుంది. రోజుకు రెండు మూడు కప్పుల కంటే ఎకువ కాఫీ తాగడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలేమీ ఉండవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీన్ని ఒక మ్యాజిక్ మందులా కాకుండా ఒక ఆరోగ్యకరమైన అలవాటుగా మాత్రమే చూడాలని సూచిస్తున్నారు. మరోవైపు మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం కాఫీ తాగితే సరిపోదు. జీవనశైలిలో మార్పులు కూడా ముఖ్యమే. అందుకోసం కంటినిండా నిద్ర పోవడం, పోషకాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాల్సిందేనని నిపుణులు సలహా ఇస్తున్నారు.






# వైభవంగా అల్లు శిరీష్ నయనిక రెడ్డి వివాహం..

అల్లువారబ్బాయి శిరీష్ తన ప్రేయసి నయనిక రెడ్డితో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. శుక్రవారం (మార్చి 6) రాత్రి హైదరాబాద్‌లోని కొల్లూరులో వీరి వివాహం జరిగింది. ఈ వేడుకకు చిరంజీవి దంపతులు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్న శిరీష్ - నయనిక.. పెద్దల అంగీకారంతో ఇరు కుటుంబ సభ్యులు, అతిథుల సమక్షంలో శిరీష్ - నయనిక జంట వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. కొల్లూరు ఐనా ఈవెంట్ స్పేస్ లో అల్లు శిరీష్ - నయనిక పెళ్లి జరిగింది. ఈ వివాహానికి చిరంజీవి, సురేఖ దంపతులతో సహా మెగా ఫ్యామిలీ సభ్యులందరూ హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ - అన్నా లెజినోవా, రామ్ చరణ్ - ఉపాసన, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, సుష్మిత కొణిదెల తదితరులు ఈ వేడుకలో సందడి చేశారు. సీనియర్ హీరో దగ్గుబాటి వెంకటేష్ దంపతులు, నందమూరి కళ్యాణ్ రామ్, తమిళ హీరో కార్తీ, రాశీ ఖన్నాతో సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొన్నారు.




## జాన్వీ కపూర్ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది పోస్ట్-ప్రొడక్షన్, ప్రమోషనల్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్న జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఆమె సంప్రదాయ శైలిలో కనిపిస్తూ కూడా గ్లామరస్‌గా ఆకట్టుకుంటున్నారు. సినిమాలో ఆమె అచ్చియమ్మ అనే పల్లెటూరి అమ్మాయిగా కనిపించనున్నారు. ఇదే సందర్భంగా చిత్రబృందం జాన్వీ కపూర్‌కు స్పెషల్ బర్త్‌డే ట్రిబ్యూట్ వీడియోను కూడా విడుదల చేసింది. ఇందులో ఆమె ఆన్‌స్క్రీన్ ఎలిగెన్స్‌తో పాటు ఆఫ్‌స్క్రీన్ చార్మ్‌ను చూపించే బీహైండ్ ది సీన్స్ మూమెంట్స్ ఉన్నాయి. వీడియోలో జాన్వీ సంప్రదాయ లుక్‌లో మెగాఫోన్ పట్టుకుని, వింటేజ్ మైక్ ముందు పాట పాడుతున్నట్లు కనిపిస్తారు. అలాగే దర్శకుడు బుచ్చి బాబు సనా, హీరో రామ్ చరణ్‌తో ఆమె మాట్లాడుతున్న మూమెంట్స్ ఆకట్టుకున్నాయి.

## డేవిడ్ రెడ్డిలో హీరోయిన్‌గా మారియా ర్యాబోషాప్కా

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ నటిస్తున్న కొత్త సినిమా "డేవిడ్ రెడ్డి". ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్ పై నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమ రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్ తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా "డేవిడ్ రెడ్డి" సినిమా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో రూపొందుతున్న ఈ చిత్రం నుంచి క్రేజీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమాలో హీరోయిన్ గా అంతర్జాతీయ నటి మారియా ర్యాబోషాప్కా నటించనుందని అఫీషియల్ గా ప్రకటించారు. బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన ఒక యోధుడి తిరుగుబాటు కథగా రూపొందుతున్న "డేవిడ్ రెడ్డి" చిత్రంలో మంచు మనోజ్ కొత్త అవతార్ లో కనిపించనున్నారు. 1897 నుంచి 1920 మధ్య బ్రిటీష్ పాలనా కాలాన్ని నేపథ్యంగా తీసుకుని "డేవిడ్ రెడ్డి" సినిమాను ప్రతిష్టాత్మకంగా మేకర్స్ రూపొందిస్తున్నారు.



## మూడో షెడ్యూల్ పూర్తిచేసుకున్న శ్రీనివాస మంగాపురం



RX 100, మంగళవారం చిత్రాలలో ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ప్రస్తుతం 'శ్రీనివాస మంగాపురం' ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడి కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. కలెక్షన్ కింగ్ మోహన్ బాబుఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. అగ్ర నిర్మాత అశ్విని దత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నిర్మాత పి కిరణ్ నిర్మిస్తున్న శ్రీనివాస మంగాపురం ఇప్పటికే విడుదలైన టైటిల్ రివీల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్లు ప్రేక్షకుల్ల ఆసక్తిని రేకెత్తించాయి. ఇటీవల చిత్రబృందం తిరుపతిలో జరిగిన కీలకమైన మూడో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో కృష్ణ ఘట్టమనేని, రాషా తడాని తదితర ప్రధాన తారాగణంపై ముఖ్య సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ పూర్తవడంతో సినిమా షూటింగ్ దాదాపు 60 శాతం పూర్తయింది. ప్రస్తుతం చిత్ర నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. మేకర్స్ భారీ స్థాయిలో ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు.



## మృత్యుంజయ్ అందరూ ఇష్టపడే కాన్సెప్ట్

'ఇది కంటెంట్ ఉన్న సినిమా. ఈ తరహా సినిమాలను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. రాజమౌళి, తారక్, సుకుమార్, నాని.. ఈ సినిమా విజయాన్ని కాంక్షించారు. దానికి తగ్గట్టే ఈ రోజు ప్రీమియర్‌లో స్పందన చూశాను. తప్పకుండా అందరికీ నచ్చే సినిమా ఇది' అని శ్రీవిష్ణు అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఎమోషనల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్'. రెబా మోనికా జాన్ కథానాయిక. హుస్సేన్ షా కిరణ్ దర్శకుడు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మాతలు. శుక్రవారం సినిమా విడుదలైంది. ఈ సందర్భంగా గురువారం మీడియా ప్రీమియర్ అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో శ్రీ విష్ణు మాట్లాడారు. అందర్నీ ఆకట్టుకునేలా ఈ సినిమా రావడం కోసం తమ టీమ్ నిద్రలేని రాత్రుళ్లు గడిపిందని సందీప్ గుణ్ణం తెలిపారు. ఇందులో శ్రీవిష్ణు నటన కొత్తగా ఉంటుందని, రెబా మోనికా పోలీస్ ఆఫీసర్‌గా అద్భుతంగా నటించిందని దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ పేర్కొన్నారు. ఈ సినిమాలో నటించడం పట్ల కథానాయిక రెబా మోనికా జాన్ ఆనందం వెలిబుచ్చింది. ఇంకా మనీషా ఎ.దత్, రమ్య, సుదర్శన్, అయ్యప్ప పి.శర్మ తదితరులు మాట్లాడారు.

PUBLISHED BY **G.KALPANA** AND **PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS**, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254, MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI, TELANGANA, EDITOR : **G.DAYAKAR REDDY**, RNI :**TELTEL/2022/83927**, PHONE NUMBER 9908293393,040- 45046154